aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
ఆదివారం
6-09-2026
సంపుటి : 01 సంచిక : 166 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com



పాక్ చిత్తు చిత్తు!

7 వికెట్ల తేడాతో టీమిండియా హ్యాట్రిక్ విక్టరీ

- 55 పరుగులకే చాపచుట్టేసిన దాయాది
- 8.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్
- ఓటమితో మూసుకుపోయిన పాక్ సెమీస్ దారులు
- అత్యధిక మ్యాచ్‌లాడిన కెప్టెన్‌గా కౌర్ రికార్డు
- మహిళల టీ20 ఆసియా కప్ టోర్నీ

03

దుబాయ్ వేదికగా పాకిస్తాన్‌పై టీమిండియా దుమ్మురేపింది. మహిళల టీ20 ఆసియా కప్‌లో చిరకాల ప్రత్యర్థిని కేవలం 55 పరుగులకే కుప్పకూల్చిన భారత్.. 8.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి 7 వికెట్ల ఘన విజయం సాధించింది. దీంతో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసి హ్యాట్రిక్ కొట్టింది. భారత బౌలర్ల ధాటికి పాక్ బ్యాటర్లు నిలవలేకపోగా.. హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ రాణించడంతో టీమిండియా అలవోకగా గెలుపొందింది. మరోవైపు కెప్టెన్‌గా 150వ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడిన హర్మన్‌ప్రీత్ అరుదైన రికార్డు సొంతం చేసుకుంది.



03

పిల్లల కన్నా వృద్ధుల జనాభా ఎక్కువ!

- మానవ చరిత్రలో ఇదే తొలిసారి
- 2025లో తొలిసారి వృద్ధుల జనాభా అధికం
- ఐదేళ్లలోపు పిల్లల సంఖ్యను దాటిన వృద్ధులు
- తగ్గుతున్న జననాల రేటుతో మారుతున్న జనాభా
- పెరుగుతున్న ఆయుర్దాయంతో వృద్ధుల సంఖ్య పెరుగుదల
- 2025లో 65 ఏళ్లు పైబడిన వారు 85.20 కోట్లు
- 2060 నాటికి 200 కోట్లకు చేరనున్న వృద్ధులు
- ప్రపంచ జనాభాలో 55 శాతం పెరుగుదల వృద్ధుల్లోనే
- 2060 నాటికి ప్రతి ఐదుగురిలో ఒకరు వృద్ధులే

ఢీ అంటే ఢీ

వ్యూహ, ప్రతి వ్యూహాల్లో అధికార, విపక్షాలు

- సర్కారుపై దాడికి ప్రతిపక్షాలు సమాయత్తం
- హామీల అమలుపై ప్రశ్నించేలా కార్యాచరణ
- సమర్థంగా తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ సిద్ధం
- వెయ్యి రోజుల ప్రగతిని వివరించేందుకు ప్లాన్
- 22ప భూముల నిషేధంతో ప్రజల్లో గందరగోళం

రేపటినుంచి అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్ -05సెప్టెంబర్ (మహాప్రభ,). అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై అధికార, విపక్ష పార్టీలు దృష్టిసారించాయి. ఆరు గ్యారంటీలు, ఇచ్చిన హామీలుపై నిలదీసేందుకు ప్రతిపక్షాలు సమాయత్తం అవుతున్నాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ప్రతిపక్షాల ప్రశ్నలను, దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ రెడీ అవుతున్నది. వెయ్యి రోజుల ప్రజా పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు అధికార కాంగ్రెస్ సిద్ధమవుతున్నది. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేందుకు విపక్షాలు, ప్రజలకు అందిస్తున్న ప్రగతి ఫలాల గురించి చెప్పేందుకు కాంగ్రెస్ వ్యూహ, ప్రతివ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. అటు అధికార పార్టీ, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐలు అసెంబ్లీలో

-మిగతా 3 లో



మూడు తరాల్ని ముంచేశారు

- దగ్గర్లోనే కాంగ్రెస్‌ను నిషేధిత జాబితాలో పెట్టే రోజులు
- పాలిటెక్నిక్ భూములపై ప్రభుత్వం కన్ను..
- జీవో 97ను అసెంబ్లీలో ఎండగడతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / రాజన్నసిరిసిల్ల / వేములవాడ కాంగ్రెస్ పార్టీనే నిషేధిత జాబితాలో పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.. ఒక్క మంత్రినే బర్తరఫ్ చేయడం కాదు.. ఆ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులొచ్చాయి' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

-మిగతా 3 లో



03

4 రాష్ట్రాల్లో ముందుగానే జనగణన.

- గోవా, యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్‌కు వర్తింపు
- డిసెంబర్ 1 నుంచి జనవరి 4 వరకు గణన
- జనవరి 5 నుంచి 9 వరకు సమీక్ష దశ
- జనగణన చట్టం ప్రకారమే నిర్ణయం
- షెడ్యూల్‌ను ధ్రువీకరించిన రిజిస్ట్రార్ జనరల్
- కేంద్రం నిర్ణయంపై జైరామ్ రమేశ్ ప్రశ్నలు
- ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యపై కాంగ్రెస్ విమర్శ

తరగతి గదికి పరిమితం కావద్దు



03

- డ్రగ్స్, స్క్రీన్ టైమ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టండి
- విద్యార్థుల జీవితాల్లో టీచర్లు భాగమవ్వాలి
- చదువుతోపాటు పిల్లల ఆసక్తులు, అలవాట్లు గుర్తించాలి
- మాదకద్రవ్యాల ముప్పుపై అవగాహన కల్పించాలి
- క్రీడలతో మొబైల్ స్క్రీనింగ్‌కు చెక్ పెట్టవచ్చు
- బోధనలో సృజనాత్మక పద్ధతులను ప్రవేశపెట్టాలి
- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రధాని మోడీ ఉద్బోధ



22ప తో ప్రజల ఆస్తుల దోపిడీ..

- కాంగ్రెస్ సర్కార్‌పై కిషన్‌రెడ్డి ఫైర్
- 22ప తో ప్రజల ఆస్తులను దోపిడీ చేస్తున్నారని ఆరోపణ
- భూములు అమ్మితేనే ప్రభుత్వం నడిచే పరిస్థితి
- ప్రజాపాలన కాదు.. ప్రజా పీడన అంటూ విమర్శ
- కాంగ్రెస్ అధిష్ఠానానికి రాష్ట్రం నుంచి డబ్బులు
- తెలంగాణను రియల్ ఎస్టేట్ కంపెనీగా మార్చారన్న కిషన్‌రెడ్డి
- 22ప జాబితా నుంచి భూముల తొలగింపునకు 30 శాతం కమీషన్
- నిషేధిత జాబితా దందాపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్
- మానవ హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందన్న బీజేపీ నేతలు

హైదరాబాద్, -05సెప్టెంబర్ (మహాప్రభ,). కాంగ్రెస్ ప్రభుత్వం 22ప తో ప్రజల ఆస్తులను నిలువునా దోపిడీ చేస్తున్నదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదని, ప్రజాపాలన అని చెప్పి, కాంగ్రెస్ సర్కార్ ప్రజా పీడన చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి కోట్ల రూపాయలు కాంగ్రెస్ అధిష్ఠానానికి పంపుతున్నారని ఆరోపించారు.

-మిగతా 3 లో



03

బీఎల్ఏ దాడిలో 25 మంది పాక్ సైనికులు మృతి

- పాక్ సైన్యంపై బీఎల్ఏ వరుస దాడులు
- వేర్వేరు ఘటనల్లో 25 మంది సైనికులు మృతి
- జియారత్ క్రాస్ వద్ద కాన్వాయ్‌పై దాడి
- ంండు వాహనాలపై దాడిలో 18 మంది మృతి
- సూరబ్‌లో మరో దాడిలో ఏడుగురు సైనికులు మృతి
- దాడులకు బాధ్యత వహించిన ఫతేహ్, ఎస్‌టీఓఎస్ గ్రూపులు
- ఘటనలపై పాక్ ప్రభుత్వం స్పందించలేదు
- బెలూచిస్తాన్‌లో మరోసారి ఉద్రిక్తత

బీఆర్ఎస్ కోటలపై దండయాత్ర

సిరిసిల్ల, సిద్ధిపేటలో కాంగ్రెస్ జెండా పాతుతాం

- కేసీఆర్ సభకు రా..లేదా గౌరవంగా రాజీనామా చేయి
- నేను ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ఎదగనివ్వను
- రైతులు, మహిళలు, యువత సంక్షేమమే లక్ష్యం
- వెయ్యి రోజుల పాలనలో రూ.1.70 లక్షల కోట్ల రైతు ప్రయోజనాలు
- 2029లో కాంగ్రెస్‌కు 90 సీట్లు ఖాయమన్న సీఎం
- వెయ్యి రోజుల ప్రగతి పాలన సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- నకిరేకల్ లో భారీ బహిరంగ సభ

నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి -05సెప్టెంబర్ (మహాప్రభ,). 'ప్రతిపక్షనేత కే చంద్రశేఖరరావు (కేసీఆర్) శాసనసభకు రా... లేకుంటే గౌరవంగా పదవికి రాజీనామా చేయి...గజ్వేల్‌లో తేల్చుకుందాం' అని సీఎం ఏ రేవంత్‌రెడ్డి సవాలు విసిరారు. "మీరు రాయి విసిరితే.. మేము ఆ రాయితోనే సమాధానం చెబుతాం... మీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కలిసి అసెంబ్లీకి రావాలి. అక్కడే చూసుకుందాం. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్య, సంక్షేమం సహా అన్ని అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు సిద్ధం"

-మిగతా 3 లో



వేగంగా పంట నమోదు చేయాలి

యూరియా బుకింగ్ యాప్ లో సాంకేతిక సమస్యలు లేకుండా చూడాలి

---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా -05సెప్టెంబర్ (మహాప్రభ).
వేగంగా పంట నమోదు చేయాలనీ,యూరియా బుకింగ్ యాప్ లో సాంకేతిక సమస్యలు లేకుండా చూడాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో వేగంగా పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న వాలంటీర్ ద్వారా మాత్రమే ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు.రైతుల నమోదు జిల్లా లో 75 శాతం పూర్తి అయిందన్నారు. జిల్లాలోని మండల కేంద్రాల్లో యూరియా బుకింగ్ యాప్ లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు సరైన సమయానికి ఎరువులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్,వినయ్ ,వందన ,వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక కారిడార్ కోసం భూసేకరణ చేపట్టాలి

--జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా,-05సెప్టెంబర్ (మహాప్రభ).
జిల్లాలో పారిశ్రామిక కారిడార్ కోసం భూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.
శనివారం నాడు, కలెక్టరేట్ నుండి ఆర్డీఓలు మరియు తహసీల్దార్లు గూగుల్ మీట్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, జిల్లాలోని తూప్రాన్, మనోహరాబాద్, చేగుంట, మాసాయిపేట, మెదక్ మరియు శంకరంపేట మండలాల్లో పారిశ్రామిక కారిడార్ కోసం తగిన భూసేకరణ చేపట్టాలని అన్నారు. ఈ పారిశ్రామిక కారిడార్ జిల్లాలోని యువతీ యువకులకు ఉపాధి, జీవనోపాధి అవకాశాలను పెంచుతుందని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓఎస్, టిజిఐఐసి తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



దేవరకద్ర: సెప్టెంబర్ 5 (మహాప్రభ
)దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, భజనపరులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడిని భక్తిప్రపత్తులతో కొలిచారు. వేడుకల్లో భాగంగా తొలుత చెన్నకేశవ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపారు. అనంతరం స్వామివారి నామస్మరణతో భక్తులు పాల్గొన్న ఊరేగింపు వైభవంగా సాగింది. ఆ తర్వాత సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయ పరిసరాలు శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగాయి. కార్యక్రమం ప్రారంభంలో గ్రామ పెద్దలు, అధికారులు మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఈశ్వర వీరప్పయ్య గుడి చైర్మన్ బీస్ నర్సింహారెడ్డి , ప్రతాపులు జగన్మోహన్ రెడ్డి . నాగిరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి. భజన బృందం మహిళలు ప్రజలు, , అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయం, సామూహిక ఐక్యతను చాటుతూ జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి.

ఆమనగల్లులో శక్తి యూత్ గణేష్ ఆగమన్



ఆమనగల్లు, సెప్టెంబర్ 5 (మహాప్రభ
రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో శక్తి యూత్ గణేష్ ఆధ్వర్యంలో గణేష్ ఆగామన్ ను కమిటీ సభ్యులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య,మారేపల్లి వెంకటేష్ గౌడ్,ముకురాల శివ గౌడ్,భీమనపల్లి పవన్,కుమార్,మారేపల్లి శివా గౌడ్, మహేష్, దేవరాజు,రవి, మహేష్, చారి, ప్రసాద్,మున్నా, గణేష్,అరుణ్,అనిల్, శ్రీకాంత్,సురేష్, కాలనీ ప్రజలు ముఖ్య నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు..
మోసపూరిత పాలన...

-మహిళలకు ఇచ్చిన హామీలు గాలికి..
-పింఛన్ల పెంపు ఏమైంది?
--అభివృద్ధి శూన్యం.. ప్రకటనలే ఎక్కువ..



మెదక్ జిల్లా -05సెప్టెంబర్ (మహాప్రభ,).
రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి వెయ్యి రోజుల పాలన పూర్తిగా మోసపూరితంగా సాగుతోందని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.. ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి మహిళలతో కలిసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, బంజారా మహిళలతో సంప్రదాయ నృత్యాలు చేస్తూ, కోలాటం ఆడుతూ ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన తులం బంగారం, ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.
ప్రతి నెలా మహిళలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. 33 నెలల కాలానికి ఒక్కో మహిళకు సుమారు రూ.82,500 బకాయి పడినట్లేనని పేర్కొన్నారు. వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.33 నెలల కాలానికి వృద్ధులు, బీడీ కార్మికులకు ఒక్కొక్కరికి సుమారు రూ.66 వేల చొప్పున, దివ్యాంగులకు కూడా రూ.66 వేల చొప్పున బకాయి ఉందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందించిన రైతుబంధు కంటే ఎక్కువగా రైతులకు ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపంతో పాఠశాలల్లో మౌలిక వసతులు క్షీణించాయని, విద్యార్థుల అడ్మిషన్లు తగ్గిపోయి వేలాది పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి లు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1003 రోజులు పూర్తయినా ఇచ్చిన హామీల్లో అనేకం అమలు కాలేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో మహిళల కోసం ప్రకటించిన మహిళా డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా విస్మరించారని విమర్శించారు.అలాగే పింఛన్‌ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటను మరిచిపోయారని అన్నారు. రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టారని, ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను ఆగం చేశారని ఆరోపించారు.
ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు అంటూ ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలును విస్మరించిందని తిరుపతిరెడ్డి విమర్శించారు. మహిళలు, రైతులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరుతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.మహిళలు, రైతులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరుతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని వారు అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజల పక్షాన నిలబడి హామీల అమలు కోసం ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అరేళ్ళ.మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, అకిరెడ్డి.కృష్ణ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిడ్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు చౌదరి సుబ్రబాత్ రావు,మున్సిపల్ కౌన్సిలర్ లు అనీస్ ఫాతిమా, జుబెర్ అహ్మద్, దీపక్ కుమార్,ఉదయ్ కుమార్, సోహెల్,మాజీ కౌన్సిలర్ లు అంకం.చంద్రకళ,మాయ. మల్లేశం,ఆర్కే. మల్లేశం, శంకరంపేట్ మాజీ జడ్పీటీసీ మాధవి రాజు, రామాయంపేట మాజీ ఎంపీపీ పుట్టి. విజయలక్ష్మి, కౌన్సిలర్ చౌదరి. చరిత,మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టయ్య, మహిళా నాయకురాలు ప్రభావతి, సుజాత, రాధా, లత, ,సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ శనివారం.. మన్నెంకొండకు పోటెత్తిన భక్తజనం



మన్నెంకొండ, మహబూబ్‌నగర్ జిల్లా:
సెప్టెంబర్ 5 మహాప్రభ దేవరకద్ర మన్యంకొండ
శ్రావణ మాస శనివారం సందర్భంగా మన్నెంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం భక్తజన సందోహంతో కిక్కిరిసింది. తెల్లవారుజాము నుంచే జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో శనివారం రోజున స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నమ్మకంతో కుటుంబ సమేతంగా మన్నెంకొండకు చేరుకున్న భక్తులు స్వామివారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా “గోవిందా.. గోవిందా” నామస్మరణతో మార్మోగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శనం, క్యూలైన్లు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అలహరి మధుసూదన్ కుమార్, అలహరి రామకృష్ణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో శ్రీనివాసరావు సైతం కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రావణ శనివారం సందర్భంగా మన్నెంకొండ క్షేత్రం భక్తి పారవశ్యంతో నిండిపోవడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్వామివారి కృపాకటాక్షాలు తమ కుటుంబాలపై ఉండాలని కోరుకుంటూ భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

వరంగల్ కూడా చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన గుండు సుధారాణి



ఉమ్మడి వరంగల్,
సెప్టెంబర్ 5 (మహాప్రభ
వరంగల్ నగర అభివృద్ధి సంస్థ (కూడా) చైర్ పర్సన్ గా గుండు సుధారాణి పదవి బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ నగరంలోని కూడా కార్యాలయానికి చేరుకున్న ఆమెకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన సుధారాణి కుడా పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు .కూడా పరిధిలోని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజ్, రేవూరి ప్రకాశ్ రెడ్డి ,డిసిసి అధ్యక్షురాలు స్వర్ణ, కూడా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో మేనేజర్ల బదిలీ



గాంధారి, సెప్టెంబర్ 5(మహాప్రభ):
మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా పనిచేస్తున్న మల్లేష్ బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో నూతన బ్రాంచ్ మేనేజర్ గా సౌజన్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బ్యాంకులో వీడ్కోలు, స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు సేవలందించిన మేనేజర్ మల్లేష్ కు వీడ్కోలు పలుకుతూ, నూతనంగా వచ్చిన మేనేజర్ సౌజన్యకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీలు గొర్రె రాములు, సౌజన్య, అకౌంటెంట్ సుధాకర్, వీవోఏలు గోపాల్ రావు, మయూరి, లక్ష్మీదేవి మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి'



మెదక్ జిల్లా -05సెప్టెంబర్ (మహాప్రభ)
ఈ నెల 12 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని . జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎఫ్ఎసి సెక్రెటరీ శ్రీమతి ఆర్. సిరి సౌజన్య తెలిపారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.నెల 12 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎఫ్ఎసి సెక్రెటరీ శ్రీమతి ఆర్ సిరి సౌజన్య పాత్రికేయులు సమావేశంలో వెల్లడించారు.శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యాయస్థానాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకునే కంటే.. పరస్పర అంగీకారంతో సమస్యలను ముగించుకునే రాజీ మార్గమే కక్షిదారులకు నిజమైన రాజమార్గం అన్నారు. ప్రజలకు త్వరితగతిన, అత్యంత సులభంగా, తక్కువ ఖర్చుతో చట్టబద్ధమైన న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ నెల 12 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు, కక్షిదారులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ జాతీయ లోక్ అదాలత్లో పెండింగ్లో ఉన్న సివిల్ కేసులు, భూసేకరణ కేసులు మున్సిపల్ ఇన్సూరెన్స్, బ్యాంకు కేసులను కూడా ఎటువంటి ఖర్చులు లేకుండా సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు.

తరగతి గదికి పరిమితం కావద్దు

-డ్రగ్స్, స్క్రీన్ టైమ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టండి
-విద్యార్థుల జీవితాల్లో టీచర్లు భాగమవ్వాలి
-చదువుతోపాటు పిల్లల ఆసక్తులు, అలవాట్లు గుర్తించాలి
-మాదకద్రవ్యాల ముప్పుపై అవగాహన కల్పించాలి
-క్రీడలతో మొబైల్ స్క్రీనింగ్‌కు చెక్ పెట్టవచ్చు
-బోధనలో సృజనాత్మక పద్ధతులను ప్రవేశపెట్టాలి
-జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రధాని మోడీ ఉద్బోధ



న్యూఢిల్లీ:
డ్రగ్స్ దుష్పరిణామాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించండి, స్క్రీన్ టైమ్ (మొబైల్ ఫోన్) తగ్గించడంలో వారికి సాయం చేయండి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం జాతీయ పురస్కారం పొందిన ఉపాధ్యాయులతో సంభాషిస్తూ సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యార్థులను సృజనాత్మక కృషి వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదికే పరిమితం కాకుండా విద్యార్థుల ప్రవర్తన, రోజువారీ జీవితంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు తగ్గుతున్న నేపథ్యంలో పిల్లల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర మరింత ముఖ్యమవుతోందని అన్నారు. డ్రగ్స్ విషయంలో కొన్ని పెద్ద నగరాలు, విశ్వవిద్యాలయాల్లో ఎవరు ఎవరికి ఏమిచ్చారో తెలియకపోవడం వల్ల సమస్య ఎవరిని ప్రభావితం చేస్తోందో గుర్తించడం కష్టమని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులు అవగాహన కోసం చర్యలు తీసుకోవాలి, ఏ పిల్లవాడిలోనైనా ప్రవర్తనలో మార్పు కనిపిస్తే సూక్ష్మంగా గమనించాలి అని సూచించారు. విద్యార్థి బాల్యం చనిపోనివ్వకూడదు, విద్యార్థుల జీవితాల్లో బాల్యాన్ని సజీవంగా ఉంచడంలో ఉపాధ్యాయులే అతిపెద్ద కృషి చేయగలరని అన్నారు. స్క్రీన్ టైమ్ పెద్ద సమస్యగా మారిందని ప్రధానమంత్రి అన్నారు. పిల్లలు మొబైల్ ఫోన్లలో ఎంత సమయం గడుపుతున్నారు, రాత్రి పొద్దుపోయాక కూడా మొబైల్ ఫోన్లు వాడుతున్నారా అని తల్లిదండ్రులను వాకబు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలపై ఆసక్తి పెంచడం ద్వారా పిల్లలు క్రమంగా అధిక స్క్రీన్ టైమ్ వినియోగం నుంచి బయటపడవచ్చుని సూచించారు.

ఢీ అంటే ఢీ

మొదటి తరువాయి

ఢీ అంటే ఢీ అన్నట్టుగానే వ్యవహరించే అవకాశమున్నది.
అభివృద్ధిపైనే కాంగ్రెస్ ఫోకస్
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయ్యాయి. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే వంటగ్యాస్, రైతుభరోసా కింద ఏటా రూ.12 వేలు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.పది లక్షలకు పెంచి అమలు చేస్తున్నది. ఆసరా పెన్షన్ల పెంపు, మహిళలకు నెలకు రూ.2,500, కౌలు రైతులకు ఏటా రూ.15 వేలు, రైతు కూలీలు, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు, విద్యార్థులకు రూ.ఐదు లక్షల వరకు విద్యా భరోసా కార్డు, ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేలు వంటివి ఇంకా అమల్లోకి రాలేదు. నిధుల కొరత ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నది. అప్పులు, వడ్డీ చెల్లింపుల సమస్య కూడా తీవ్రంగా ఉన్నది. అయినా అభివృద్ధిపైనే దృష్టిసారించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్తున్నారు. ఇటీవల ముసారాంబాగ్, చంచల్‌గూడ ఫ్లైఓవర్లను ప్రారంభించారు. సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభించారు. నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నూతనంగా నిర్మించిన 100 పడకల ఏరియా ఆస్పత్రిని రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అదే నియోజకవర్గంలో రూ.9.85 కోట్ల వ్యయంతో నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించే "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్"కు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవంతోపాటు శంకుస్థాపనలు చేశారు. 32 నెలల్లో రూ.36 వేల కోట్ల రైతు భరోసా వేశామనీ, అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం ప్రకటించారు. రెండేండ్లలో 72 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.
తెరపైకి కేసీఆర్ రాజీనామా
గజ్వేల్ ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలనే అంశాన్ని రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనుంది. 365 రోజులు ఉద్యోగానికి రాకపోతే ఉద్యోగస్తులను బర్తరఫ్ చేస్తారనీ, రూ.22.24 కోట్లు ప్రభుత్వం నుంచి జీతం తీసుకున్న కేసీఆర్ ఒక్క రోజు కూడా బయటకు రాలేదనీ, డిస్మిస్ చేయాలా వద్దా?అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంకోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అంశం ఎథిక్స్ కమిటీ పరిశీలనలో ఉన్నది. ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా వేటు వేసే అవకాశమున్నట్టు తెలిసింది. ఒకవైపు కేసీఆర్ రాజీనామా, ఇంకోవైపు కౌశిక్‌రెడ్డిపై వేటు వేస్తే బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టొచ్చని అధికార పార్టీ భావిస్తున్నది.

మూడు తరాల్ని ముంచేశారు

మొదటి తరువాయి

కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కపోవడాన్ని నిరసిస్తూ.. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన 'యువ సమరభేరి' సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని డైలాగులు కొట్టి వెయ్యి రోజులు దాటినా ఒక్క హామీనీ నెరవేర్చలేదన్నారు. బకాసురుల్లా మేస్తూ, కుంభకర్ణుల్లా పడుకుంటూ, పందికొక్కుల్లా తింటూ పాలనను గాలికి వదిలేశారన్నా రు. 'ఇన్ని రోజులుగా యువతను మోసం చేసిన ధోకేబాజ్ రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి. పేదల భూములను నిషేధిత జాబితాలో పెడుతున్న కాంగ్రెస్‌ను రాబోయే రోజుల్లో ప్రజలే నిషేధిత జాబితాలో పెట్టడం ఖాయం' అని అన్నారు.
పాలిటెక్నిక్ భూములపై కాంగ్రెస్ కన్ను..
సిరిసిల్ల, వేములవాడ (అగ్రహారం) పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులను కలిసి కేటీఆర్ మాట్లాడారు. జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 20 రోజులుగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు బీఆర్ఎస్ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలను లేబర్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి తెస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 97 వెనుక పెద్ద కుట్ర ఉందన్నారు. హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్, సిరిసిల్ల, కరీంనగర్‌లోని విలువైన పాలిటెక్నిక్ భూములు, ఆస్తులను ఇతర అవసరాలకు మళ్లించేందుకే ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. జీవో 97ను రద్దు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులపై కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ పర్యటనలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

పాక్ చిత్తు చిత్తు!

-7 వికెట్ల తేడాతో టీమిండియా హ్యాట్రిక్ విక్టరీ
-55 పరుగులకే చాపచుట్టేసిన దాయాది
--8.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్
--ఓటమితో మూసుకుపోయిన పాక్ సెమీస్ దారులు
--అత్యధిక మ్యాచ్‌లాడిన కెప్టెన్‌గా కౌర్ రికార్డు
-మహిళల టీ20 ఆసియా కప్ టోర్నీ



దుబాయ్:
మహిళల ఆసియా కప్ 2026 గ్రూప్-ఎ బ్లాక్‌బస్టర్ మ్యాచ్‌లో భారత్ హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో రికార్డు విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నది. ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి సెమీఫైనల్‌కు చేరిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. పాక్‌ను మట్టికరిపించి వరుసగా మూడో విజయాన్ని అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 55 పరుగులకే కుప్పకూలింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 8.4 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి సాధించింది. తొలుత పాకిస్తాన్ కెప్టెన్ ఫాతిమా సనా రెండో ఓవర్లో షఫాలీ వర్మ (12) ను అవుట్ చేసింది. లెంగ్త్ బంతిని ఆన్-సైడ్ వైపు పంచ్ చేయడానికి షఫాలీ ప్రయత్నించగా, బంతి బ్యాట్ అంచుకు తగిలింది. ఆ బంతిని తన ఫాలో-త్రూలో రజికా పట్టుకుంది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ప్రతీకా రావుల్ రేజింగ్‌లో బౌండరీతో ఖాతాను తెరిచి.. ఓవర్ చివరి బంతికి ప్రతీకా రావుల్ (4) క్యాచ్-బిహైండ్ అయ్యూంది. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన స్మృతి మంధాన.. క్రీజులో ముందుకు వచ్చి ఫాతిమా సనా విసిరిన బంతిని మిడ్-వికెట్ దిశగా బలంగా బాది అద్భుతమైన ఫోర్ సాధించింది. అయితే ఆ పేసర్ వెంటనే కోలుకుని బంతిని కొంచెం ఫుల్ లెంగ్త్‌లో విసరగా, అది మంధాన ప్యాడ్లకు తగలడంతో ఆమె ఎల్బీడబ్ల్యూగా (9) వెనుదిరిగింది. కాగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 18 పరుగులు, దీప్తి శర్మ 12 పరుగులు చేయడంతో భారత్ ఘన విజయం సాధించింది. భారత జట్టు 8.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది.
పాక్ అతి తక్కువ స్కోర్..
టాస్ గెలిచిన పాకిస్తాన్ కెప్టెన్ ఫాతిమా సనా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. పాకిస్తాన్ ఓపెనర్లుగా మునీబా అలీ, షవాల్ జుల్ఫికర్ క్రీజులోకి రాగానే మనోళ్లు రెచ్చిపోవడంతో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాక్ 18.1 ఓవర్లలో 55 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు మునీబా అలీ (13), షవాల్ జుల్ఫికర్ (14) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. మిగతా వారంతా సింగిల్ డిజిట్ స్కోర్‌కే వెనుదిరిగారు. గుల్ ఫిరోజా, ఫాతిమా సనా, నష్రా సుందు డకౌట్ అయ్యారు. భారత్ బౌలర్లలో నల్లపురెడ్డి చరణి, ప్రేమ్ రావత్ చెరో 3 వికెట్లు తీయగా.. దీప్తి శర్మ 2 వికెట్లు, షఫాలీ వర్మ 1 వికెట్ తీసి పాక్ నడ్డి విరిచారు. పాకిస్తాన్ జట్టుకు టీ20ల్లో ఇదే అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. అంతకుముందు పాక్ 2024లో న్యూజిలాండ్‌పై 56 పరుగులకు ఆలౌటైంది.
మహిళల టీ20ల్లో కెప్టెన్‌గా అరుదైన రికార్డు
మహిళల టీ20 ఆసియా కప్ టోర్నీ 2026లో భాగంగా శనివారం దుబాయ్ వేదికగా భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత్ కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ అరుదైన ఫీట్ సాధించింది. మహిళల అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో కెప్టెన్‌గా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన వారిలో హర్మన్ తొలి స్థానంలో నిలిచింది. హర్మన్‌కు కెప్టెన్‌గా ఇది 150వ మ్యాచ్. పురుషుల, మహిళల క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా వ్యవహరించిన రికార్డు కూడా హర్మన్ పేరిటనే ఉండటం విశేషం. ఈ జాబితాలో శ్రీలంక కెప్టెన్ చమరి అతపట్టు (121) రెండో స్థానంలో, ఆస్ట్రేలియాకు చెందిన మెగ్ లానింగ్ (100), ఇంగ్లాండ్ హెదర్ నైట్ (96) మ్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. కాగా, హాంగ్‌కాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో స్మృతి మంధాన 124 పరుగులతో రికార్డు శతకం నమోదు చేసి, మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచారు.

బీఆర్ఎస్ కోటలపై దండయాత్ర

మొదటి తరువాయి

అని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ?వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో రూ.32 కోట్లతో నిర్మించిన వంద పడకల ఏరియా ఆస్పత్రిని శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలపై ఘాటైన విమర్శలతో రాజకీయాలను వేడి పుట్టించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని తొమ్మిదిన్నరేండ్లు పాలించిన బీఆర్ఎస్ అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ముంచి గద్దెదిగిపోయిందని విమర్శించారు. 'బీఆర్ఎస్ కోటలపై కాంగ్రెస్ దండయాత్ర చేస్తుంది. ?సిరిసిల్ల, సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా పాతుతాం' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులో సిరిసిల్లకు వెళ్లి మూడు రంగుల జెండా ఎగురవేస్తానని, ఆ తర్వాత సిద్దిపేటపై దండయాత్ర చేస్తానని ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి వచ్చే విమర్శలకు ఇకపై వెనక్కి తగ్గేది లేదని ష్టంచేశారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని బందిపోట్లులా దోచుకున్నారని అన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు మోసపోయారని గుర్తుచేశారు. చివరి విడత రైతు భరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని చెప్పారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. 'నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు, నాకు చదువు లేకపోయినా సంస్కారం ఉంది, అందుకే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నాను' అని తెలిపారు. ఎక్కడ ఆస్తి రాసి ఇవ్వాల్సి వస్తుందోనని చెల్లెని బయటకు గెంటేశారని వ్యాఖ్యానించారు. నాలుగు ఇంగ్లీషు ముక్కలు వస్తే సరిపోదని, ఆడబిడ్డను చూసుకోవాలన్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని, ఆ పార్టీది అంతా చీకటిమయం అని అన్నారు. రేవంత్ ఉన్నంతకాలం బీఆర్ఎస్ అనే మొక్కనే ఎదగనివ్వనని అన్నారు. తెలంగాణ తులసివనంలో గంజాయి మొక్కను పీకుతామన్నారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ 90 స్థానాలు గెలిచి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గాల పునర్విభజన జరిగితే 117 స్థానాల్లోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.
రైతు.. మహిళ.. యువతపై ఫోకస్
రైతు రుణమాఫీ, రైతుభరోసా, ధాన్యం కొనుగోళ్లు, సన్నవడ్ల బోనస్, ఉచిత విద్యుత్ ద్వారా రైతులకు రూ.1.70 లక్షల కోట్ల మేర ప్రయోజనం కల్పించామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలో 25.35 లక్షల మంది రైతులకు రూ.18,617 కోట్ల రుణమాఫీ చేశామని, రైతుభరోసా కింద రూ.36 వేల కోట్లు, ధాన్యం కొనుగోళ్లకు రూ.90 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రస్తావించిన సీఎం.. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని తెలిపారు. ?కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నపత్రాల లీకేజీలు, నియామకాల జాప్యంతో నిరుద్యోగ యువత నష్టపోయిందని విమర్శించారు.

22ఏతో ప్రజల ఆస్తుల దోపిడీ..

మొదటి తరువాయి

తెలంగాణను ప్రైవేట్ రియల్ ఎస్టేట్ కంపెనీలా మార్చేశారని, ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో భూములు అమ్మి డబ్బులు పంపుతున్నారని పేర్కొన్నారు. ప్రజాపాలనలో ధర్నా చేసేందుకు సిద్ధపడితే హౌస్ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రైవేట్ భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు కాంగ్రెస్ నాయకులు 30 శాతం కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు.+వశీస్త్రఝీజూష్ట్రఅఎ నిషేధిత జాబితా పేరిట జరుగుతున్న దందాపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మానవ హక్కులను సర్కార్ కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బీఎల్ఏ దాడిలో 25 మంది పాక్ సైనికులు మృతి

న్యూఢిల్లీ,
పాకిస్తాన్‌లో కొంతకాలంగా పాక్ సైన్యానికి, బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)కు మధ్య భీకర పోరు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇరుపక్షాలు పరస్పరం దాడి చేసుకుంటున్నాయి. తాజాగా బీఎల్ఏ జరిపిన దాడిలో 25 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. ఈ విషయాన్ని బీఎల్ఏ తాజాగా వెల్లడించింది. పాక్ దాడులకు బదులుగా, బీఎల్ఏ జరిపిన వేర్వేరు దాడుల్లో పాక్ సైనికులు మరణించినట్లు తెలిపింది.దీంతో బెలూచిస్తాన్ ప్రాంతంలో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను కూడా బీఎల్ఏ రిలీజ్ చేసింది. బీఎల్ఏకు చెందిన ఫతేహ్ స్క్వాడ్ ఈ దాడి చేసినట్లు ప్రకటించింది. శుక్రవారం జియారత్ క్రాస్ వద్ద పాక్ మిలిటరీ కాన్వాయ్‌కు చెందిన రెండు వాహనాలు వెళ్తుండగా బీఎల్ఏ దాడి చేసింది. ఈ ఘటనలో 18 మంది పాక్ సైనికులు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. ఫతేహ్ స్క్వాడ్.. బీఎల్ఏలో చాలా బలమైన సాయుధ రెబల్ గ్రూప్. బెలూచిస్తాన్ పర్వత ప్రాంతాల్లో, గ్వెరిల్లా తరహా మెరుపు దాడులు చేయగల సామర్థ్యం ఈ గ్రూప్ సొంతం. ప్రమాదకరమైన దాడుల్ని ఈ గ్రూప్ చేపడుతుంది. గత ఏడాది మార్చిలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేసింది కూడా ఈ గ్రూపే. మరో ఘటన సూరబ్ పరిధిలోని హజికా ప్రాంతంలో జరిగింది. బీఎల్ఏకు చెందిన ఎస్‌టీఓఎస్ గ్రూపు పాక్ సైన్యంపై దాడి చేసింది. రిమోట్ కంట్రోల్ వాహనంతో దాడి చేయగా, ఏడుగురు సైనికులు మరణించారు. ఈ రెండు దాడులపై పాక్ నుంచి ఎలాంటి ప్రకటనా రాలేదు. ఈ ఘటనలు పాక్ సైన్యం వైఫల్యంగా అక్కడి విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వైఫల్యంగా స్థానికులు ఆరోపిస్తున్నారు. పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బెలూచిస్తాన్‌లో కొంతకాలంగా ఆందోళనలు జరుగుతున్నాయి.

పిల్లల కన్నా వృద్ధుల జనాభా ఎక్కువ!

-మానవ చరిత్రలో ఇదే తొలిసారి
-2025లో తొలిసారి వృద్ధుల జనాభా అధికం
-ఐదేళ్లలోపు పిల్లల సంఖ్యను దాటిన వృద్ధులు
-తగ్గుతున్న జననాల రేటుతో మారుతున్న జనాభా
-పెరుగుతున్న ఆయుర్దాయంతో వృద్ధుల సంఖ్య పెరుగుదల
-2025లో 65 ఏళ్లు పైబడిన వారు 85.20 కోట్లు
-2060 నాటికి 200 కోట్లకు చేరనున్న వృద్ధులు
-ప్రపంచ జనాభాలో 55 శాతం పెరుగుదల వృద్ధుల్లోనే
-2060 నాటికి ప్రతి ఐదుగురిలో ఒకరు వృద్ధులే



న్యూఢిల్లీ,
మానవ చరిత్రలో మొదటిసారి ప్రపంచవ్యాప్తంగా ఐదేండ్లు లేదా అంతకంటే తక్కువ వయసు ఉన్న పిల్లల సంఖ్య కంటే వృద్ధుల సంఖ్య ఇప్పుడు ఎక్కువగా ఉంది. అమెరికా సెన్సస్ బ్యూరో నివేదిక ప్రకారం 2025లో ఈ జనాభా సంబంధిత మార్పు సంభవించింది. తగ్గుతున్న జననాల రేటు, పెరుగుతున్న ఆయుర్దాయం కారణంగా గత ఐదేండ్లలో ప్రపంచవ్యాప్తంగా 65 ఏండ్లు పైబడిన వారి జనాభా శిశువులు, పసిపిల్లలు, ప్రీస్కూల్ పిల్లల జనాభాను అధిగమించింది.
ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక వృద్ధ జనాభా కలిగిన దేశాల జాబితాలో అమెరికా 48వ స్థానంలో ఉంది. అక్కడ 65 ఏండ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారి జనాభా 18.9 శాతంగా ఉంది. 2056 నాటికి ఈ సంఖ్య 23.4 శాతానికి పెరుగుతుందని అంచనా. అయితే ఇతర దేశాలలో వృద్ధాప్య జనాభా సంఖ్య వేగంగా పెరుగుతుండడంతో అమెరికా ర్యాంకింగ్ 110వ స్థానానికి పడిపోయే అవకాశం ఉంది.
2060 నాటికి...
65 ఏండ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వారి సంఖ్య 2025 నాటికి 85.20 కోట్లు ఉండగా 2060 నాటికి అది 200 కోట్లకు పెరుగుతుందని అంచనా. ఈ కాలంలో ప్రపంచవ్యాప్తంగా నమోదయ్యే మొత్తం నికర జనాభా పెరుగుదలలో ఇది ఏకంగా 55 శాతానికి సమానంగా ఉంటుందని ఆక్సియోస్ పేర్కొంది. 2025 నాటికి ప్రపంచ జనాభా 813 కోట్లు ఉండగా 2060 నాటికి అది 1,023 కోట్లకు చేరుకుంటుందని అంచనా. అంటే భూమిపై ఉన్న ప్రతి ఐదుగురిలో ఒకరు 65 ఏండ్లు పైబడినవారు ఉంటారు.

4 రాష్ట్రాల్లో ముందుగానే జనగణన.

-గోవా, యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్‌కు వర్తింపు
-డిసెంబర్ 1 నుంచి జనవరి 4 వరకు గణన
-జనవరి 5 నుంచి 9 వరకు సమీక్ష దశ
-జనగణన చట్టం ప్రకారమే నిర్ణయం
-షెడ్యూల్‌ను ధ్రువీకరించిన రిజిస్ట్రార్ జనరల్
-కేంద్రం నిర్ణయంపై జైరామ్ రమేశ్ ప్రశ్నలు
-ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యపై కాంగ్రెస్ విమర్శ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:
జనగణన 2027 ప్రక్రియలో భాగంగా గోవా, ఉత్తర్ ప్రదేశ్, పంజాబ్, మంచు ఉండని ఉత్తరాఖండ్ ప్రాంతాలలో జనాభా లెక్కింపు షెడ్యూల్‌ను కేంద్ర ప్రభుత్వం ముందుగానే చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం శనివారం జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ రాష్ట్రాలు, ప్రాంతాల్లో జన గణన డిసెంబర్ 1 నుంచి 2027 జనవరి 4 వరకు జరుగుతుంది. అనంతరం జనవరి 5 నుంచి 9 వరకు సమీక్ష దశ నిర్వహిస్తారు. జన గణన చట్టం, 1948, జన గణన నియమావళి, 1990లో నిబంధనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు నోటిఫికేషన్ పేర్కొన్నది.భారత రిజిస్ట్రార్ జనరల్(ఆర్‌జీఐ) కూడా ఈ షెడ్యూల్‌ను ధృవీకరించారు. కాగా ఈ ఆకస్మిక చర్యను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పేలవమైన ప్రణాళికను ప్రతిబింబిస్తుందని ఆయన విమర్శించారు. 2027లో నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని ప్రభుత్వానికి తెలిసినప్పటికీ గణన ప్రక్రియను ఇప్పుడు ఎందుకు ముందుకు జరుపుతున్నారని ఆయన ప్రశ్నించారు.

ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిభిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలేనరసింహారెడ్డి.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 5 (మహా ప్రభ)
చందంపేట మండలంలోని పోలేపల్లి క్రాస్ రోడ్డులో శనివారం. వడిత్యారమేష్ నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వారి పయనీరు ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిభిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలోవడిత్యా రమేషపాల్గొన్ననజాలే నరసింహారెడ్డి పి ఏ సిఎస్ చైర్మన్ ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ పేద ప్రజలకు వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రమేష్ నాయక్. అభినందిస్తూ.ఈ కార్యక్రమం ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచిత వైద్య పరీక్షలు మరియు మందుల పంపిణీ ద్వారా పెద్ద ఉపశమనం లభిస్తుంద అని అన్నారు.కావున చందంపేట మండల ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు చందంపేట మండల ప్రజలు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి మహిళలకు స్వయం ఉపాధి కోసం ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు



రామాయంపేట సెప్టెంబర్ 5 మహాప్రభ
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మహిళలకు ఉచిత జూట్ బ్యాగ్ తయారీ మరియు మగ్గం శిక్షణ (40 రోజులు) ఇవ్వనున్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. మహిళలు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ లిగజవాడ లావణ్య నాగరాజు కమిషనర్ ఏ. రవీందర్ సూచించారు.
సంప్రదించండి: రామాయంపేట మున్సిపల్ కార్యాలయం

కాంగ్రెస్ వెయ్యి రోజుల పరిపాలనలో పదేళ్లు వెనుకకు

వెయ్యి రోజుల విధ్వాంస పాలనపై ఇంటింటి కి బాకీ కార్డు -కౌన్సిలర్ జైపాల్ నాయక్



తూప్రాన్ సెప్టెంబర్ 5,(మహాప్రభ)
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోని నాలుగో వార్డ్ లో మున్సిపల్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ నాయక్ కాంగ్రెస్ వెయ్యి రోజుల విధ్వంసం పరిపాలనపై ఇంటింటికి బాకీ కార్డుల పంచుతూ మీడియాతో మాట్లాడారు బిఆర్ఎస్ పార్టీ ఆదేశాలు సారాంశం భాగంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హరీష్ రావు గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఒంటేరు ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ఇంటింటికి బాకీ కార్డులు పంచుతున్నామని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ 1000 రోజుల పరిపాలనలో పదేళ్లు వెనుకకువైందని ప్రజలకు అక్కరకచే పనులు వదిలేసి దోచుకునే పరిపాలన విధంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఉందని ఇంటింటికి ఏదైతే కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి ఇవ్వకుంట కాలం గడుపుతుందో దానికి గాను అన్ని రంగాలలో మోసపూరిత హామీలు ఇచ్చి రైతులకు మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాలకు ఆటో డ్రైవర్లకు ఏ వర్గానికి ఏ హామీలు నెరవేరుచుకుంటా మూడేళ్లు కాలం గడుపుకొని సాగుతున్న విధ్వంస పరిపాలనపై ప్రజలకు వివరణ ఇస్తున్నామని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ ఉంటుందని ప్రజలు మంచి స్పందన ఉందని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ నే మళ్లీ సీఎం చేద్దాం అని ప్రజలలో ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్, కొత్త నర్సింలు ,శ్రీకాంత్, నరేష్, హైమద్, శ్రీను శేఖర్ లూకా తదితరులు పాల్గొన్నారు

వినాయక చవితి సందర్భంగా సుందరమైన విగ్రహాల నెలవు..



తూప్రాన్, సెప్టెంబర్ 5, (మహాప్రభ)
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ బైపాస్ లో వినాయక చవితి సందర్భంగా భారీ స్థాయిలో వినాక విగ్రహాలను స్వయంగా తయారు చేసి అమ్మకాలకు సిద్ధంగా ఉంచారు. గత 50 సంవత్సరాలుగా 25 సంవత్సరాల అనుభవం కలిగిన నిపుణుల చేత వినాయక విగ్రహాలు పలు రకాల డిజైన్లతో రూపుదిద్దుకోవడం జరుగుతుంది. చాలా చక్కటి ప్రతిభ కలిగినటువంటి శిల్పిల ద్వారా విగ్రహాలు నాణ్యత కలిగిన వస్తువుల చేత తయారుచేసి అమ్మకాలకు సిద్ధంగా ఉంచారు. ఈ నేపథ్యంలో వినాయక యజమాని బాటి జీవన్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తూప్రాన్ బైపాస్ లో విగ్రహాలు తయారు చేయడం జరుగు తుందనీ మా బ్రాంచ్ లు చేగుంట నరసాపూర్ పరిధిలో ఉన్నాయని అన్నారు. మా వద్ద మూడు ఫీట్ల నుండి పది ఫీట్ల వరకు వివిధ రకాల విగ్రహాలు అతి తక్కువ ధరలకు వినాయక విగ్రహాలను అమ్మకాలు జరుపుతామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ సేవలకు ఘన సత్కారం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన హెచ్ఎం శంకర్‌కు ఘన అభినందనలు









దేవరకద్ర మండలం నార్లోని కుంట గ్రామం సెప్టెంబర్ 5 మహాప్రభ
నార్లోని కుంట గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్లోనికుంటలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ, పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శంకర్ సార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఇదే సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన హెచ్ఎం శంకర్‌ను సర్పంచు, ఉప సర్పంచు, ఏపీసీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, విద్యా ప్రమాణాలు పెంపొందించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి శంకర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం ఆయన అంకితభావానికి, సేవానిరతికి నిదర్శనమని కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది
ఉపాధ్యాయులే: ఎమ్మెల్యే మేఘారెడ్డి!!



మహాప్రభా న్యూస్ వనపర్తి జిల్లా ప్రతినిధి
విద్యార్థులభవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు మరువలేనివని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యత, నైతికత వంటి లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒక విద్యార్థి జీవితంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజ అభివృద్ధికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, స్పోర్ట్స్ స్కూల్స్ వంటి విద్యా సంస్థలు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడా రంగంలో ప్రతిభను వెలికితీసే అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులలో నాణ్యమైన విద్యను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న 55 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం, బాధ్యత పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, జమీ ప్రతాప్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హలో రెడ్డి.. చలో ఇందిరాపార్క్

-కన్కల్‌లో పోస్టర్ ఆవిష్కరణ.. రెడ్ల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం



తాడ్వాయి సెప్టెంబర్5(మహాప్రభ
రెడ్డి సామాజిక వర్గం సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం రెడ్డి సంఘాల ఐక్యవేదిక, రెడ్డి జేఏసీ, రెడ్డి జాగృతి, సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'హలో రెడ్డి.. చలో ఇందిరాపార్క్' నిరసన దీక్షకు రెడ్డి బంధువులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం కన్కల్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రెడ్డి సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రధాన డిమాండ్లు ఇవే..
-రూ.1,000 కోట్ల నిధులతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, పాలకవర్గాన్ని నియమించాలి.
- రైతు కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం కొనసాగించాలి.
- గత ప్రభుత్వం రెడ్డి హాస్టల్ నిర్మాణం కోసం బుద్వేల్‌లో కేటాయించిన 15 ఎకరాల భూమిని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో అదే భూమిని తిరిగి రెడ్డి **హాస్టల్‌కు కేటాయించాలి.**
-ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని ప్రభుత్వ విభాగాల్లో సమర్థవంతంగా అమలు చేయాలి.
ఈ డిమాండ్ల సాధన కోసం రెడ్డి సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని నాయకులు కోరారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రాష్ట్రంలోని రెడ్డి బంధువులు పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

8న హైదరాబాద్‌లో నిరసన దీక్ష
ఈ నెల 8వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్, ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే నిరసన దీక్షకు రెడ్డి బంధువులందరూ సమయానికి చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కన్కల్‌లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ, కార్యక్రమంలో రెడ్డి సంగం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మెంబర్లు, నాయకులు, సభ్యులు, రెడ్డి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

సూరారం శివారులో పేకాట స్థావరంపై దాడి.

-రూ.10,380 నగదు, పేకముక్కలు స్వాధీనం.
- జిల్లా ఎస్పీ, డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



మెదక్ జిల్లా -05సెప్టెంబర్ (మహాప్రభ).
శంకరంపేట(ఆర్) మండలంలోని సూరారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. పేకాట ఆడుతున్న రణబోయిన విఠల్, ఉప్పరి గంగాధర్, బక్కన్న నర్సింలు, ఆమ్దా నాగరాజు, యాట దర్శన్లను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.వారి వద్ద నుంచి పేకాటకు వినియోగిస్తున్న రూ.10,380 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. అక్రమ పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట స్థావరాల నిర్వహణపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇటువంటి కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

రామాయంపేటలో రైతుల అవస్థలు

రామాయంపేట సెప్టెంబర్ 5 మహాప్రభ
రామాయంపేట, స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఉదయం 8 గంటలకే యూరియా కోసం బారులు తీరినప్పటికీ, సర్వర్ సమస్య కారణంగా ఓటీపీ జనరేట్ కాక పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని మరిన్ని డివైజులు ఏర్పాటు చేయాలని కోరారు.

వైభవంగా ముగిసిన ఓం నమశ్శివాయ నిరంతర సప్త భజన

పాపన్నపేట, సెప్టెంబర్ 05:(మహాప్రభ)
మండల పరిధిలోని కుర్తివాడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం ఆఖరి వారంలో గ్రామ పెద్దలు,యువకులు, భక్తజన మండలి సభ్యుల,ఆధ్వర్యంలో నిర్వహించే ఓం నమశ్శివాయ నిరంతర తాళ సప్త:భజన, కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది ఆదివారం ప్రారంభమై ఎంతో భక్తి శ్రద్ధలతో 24 గంటలు నిర్విఘ్నంగా ఏడు రోజులపాటు కొనసాగింది చివరి రోజైన శనివారం ముగింపు దైవ కార్యానికి భక్తులు స్వామివారికి జలకడవలు సమర్పించి ప్రసన్నాంజనేయ స్వామికి పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు ఆలయ అర్చకులు రమేష్ శర్మ, బసవలింగప్ప, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శివ నామ స్మరణ విరమించారు అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం ఓం నమశివాయ అనే శివ నామస్మరణతో మారుమోగింది. హైదరాబాద్ ఎల్బీనగర్ కు చెందిన మున్నూరు వెంకటేశం,శ్రీ వాణి దంపతులు అన్న ప్రసాద



వితరణ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా,ఆలయ అర్చకులు మాట్లాడుతూ, శ్రావణ మాసంలో శివనామ స్మరణ చేసే భక్తులకు దైవ అనుగ్రహంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. శివ నామంతో సకల పాపాలు తొలగిపోయి, సకల శుభాలు కలుగుతాయని, ఆయురారోగ్యాలు వృద్ధి చెందుతాయని సూచించారు. భక్తితో చేసే నామస్మరణకు మించిన యజ్ఞం,యాగం మరొకటి లేదని తెలిపారు.ఏడు రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు గ్రామ పెద్దలకు, మరియు సహకరించిన దాతలకు, భజన మండలి మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ గ్రామాల భక్తులు, భజన మండలి సభ్యులు, పాల్గొన్నారు .

శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



పాపన్నపేట, సెప్టెంబర్ 05:(మహా ప్రభ)
మండల కేంద్రంలోని శ్రీ విద్యా పాఠశాలలు ఉపాధ్యాయుల దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్షమని ఆయన పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ప్రిన్సిపల్, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల పీటీలు, నిఖిత, కృష్ణ ఉపాధ్యాయులు జ్యోతి ప్రధాన్,విలాస్, ఆర్గిల్, వసుంధర,ఇందిరా, సుజాత, వనజ, గౌతమి, స్రవంతి, అశ్విని, నిర్మల, సునీత, ప్రియాంక, విజయ, దుర్గ, లావణ్య, షీలా, అనురాధ, పల్లవి, అపూర్వ, స్నేహ, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డు బృందంలో ఎల్లారెడ్డి యువతి

-నబియా సుల్తానాకు ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఘన సన్మానం



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 5, (మహాప్రభ):
ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన సయ్యద్ నబియా సుల్తానా అరుదైన ఘనత సాధించారు. మల్లారెడ్డి యూనివర్సిటీలో నిర్వహించిన ‘ఏజెంటిక్ ఏఐ హ్యాకథాన్--2025’లో పాల్గొన్న 2,089 మంది సభ్యుల బృందం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించగా, అందులో నబియా సుల్తానా కూడా సభ్యురాలిగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.36 గంటల పాటు నిర్వహించిన ఈ ఏఐ హ్యాకథాన్‌లో బృంద సభ్యురాలిగా పాల్గొని ప్రపంచ రికార్డులో భాగస్వామి కావడం ఎల్లారెడ్డికి గర్వకారణమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. యువతలో సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు నబియా సుల్తానా వంటి యువత సాధించిన విజయాలు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ సందర్భంగా నబియా సుల్తానాను శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.“ప్రపంచ రికార్డు సాధించిన బృందంలో సభ్యురాలిగా నిలవడం ఎల్లారెడ్డికి గర్వకారణం. నబియా సుల్తానా సాధించిన ఈ ఘనత యువతకు స్ఫూర్తిగా నిలవాలి” అని కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ గయాజుద్దీన్, ఉపాధ్యక్షులు సయ్యద్ మీర్, ముక్రమ్ అలీ, ప్రధాన కార్యదర్శి అజీజుర్ రెహమాన్, జాయింట్ సెక్రటరీలు అహ్మద్ పాషా, హబీబ్ జానీ, కమిటీ సభ్యులు ఎండి నయీమ్, సమీర్, హఫీజ్ రఫీఖుల్లా తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో రూ.10 లక్షలతో ఎస్‌హెచ్‌జీ భవనానికి శంకుస్థాపన

-ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో నిర్మాణానికి శ్రీకారం



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 5, (మహాప్రభ):
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా స్వయం సహాయక సంఘం (ఎస్‌హెచ్‌జీ) భవనానికి శనివారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎస్‌హెచ్‌జీ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, పొదుపు సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అభివృద్ధి పనులను వేగంగా కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి.

దేవరకొండ సెప్టెంబర్ 5 (మహాప్రభ)
దేవరకొండ పట్టణంలో ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరిగేటటువంటి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవికుమార్ ను మొదటగా శాలువాతో సత్కరించి మెమెంటో అందించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యాపక బృందానికి, నాన్ టీచింగ్ స్టాఫ్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవికుమార్ మాట్లాడుతూ బీసి సంక్షేమ సంఘం వారు మమ్ములను గుర్తించి సన్మానం చేయడం ఎంతో సంతోషమని, ఉపాధ్యాయ వృత్తి అనేది ప్రపంచంలో చాలా ప్రాముఖ్యమైనదని కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చాలా ఉపాధ్యాయ వృత్తి గర్వించదగినదని, ప్రపంచ మేధావులను తయారుచేసే వృత్తి అని, ఆధునిక యుగంలో విద్యార్థులను విద్యతోపాటు సమాజంలో జరిగేటటువంటి రుగ్మతల పైన అవగాహన కల్పించేటటువంటి బాధ్యత గురువులపై ఉన్నదని సమాజానికి మంచి నైపుణ్యం కలిగినటువంటి వ్యక్తులను అందించడం లో ప్రముఖమైనటువంటి పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, గడ్డం బిక్షమయ్య డాక్టర్ భాషా చౌహన్, పున్న బిక్షమయ్య ,పులిజాల గోవర్ధన్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



దేవరకొండ సెప్టెంబర్ 5 (మహాప్రభ)
దేవరకొండ పట్టణంలోని విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ బాషా చౌహాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీలో సేవలందిస్తున్న మహిళా శిక్షకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రైలరింగ్ టీచర్ ఎన్. శాంతి, కంప్యూటర్ టీచర్ బి. నిహారిక, బ్యూటీషియన్ టీచర్ కె. కవితలను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం డాక్టర్ బాషా చౌహాన్ మాట్లాడుతూ... మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడంలో ఉపాధ్యాయులు, శిక్షకుల పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. నిస్వార్థంగా శిక్షణ అందిస్తూ మహిళల ఉన్నతికి తోడ్పడుతున్న శిక్షకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో శిక్షణ పొందుతున్న మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

చిట్కూల్ కేజీబీవీలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

మెదక్ జిల్లా -05సెప్టెంబర్ (మహాప్రభ).
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా,చిలిపిచేడ్ మండల పరిధిలోని చిట్కూల్ కేజీబీవీలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ,నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, మార్గదర్శకత్వం ఉంటుందని అన్నారు. జిల్లా ఉత్తమ



ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఉమాదేవిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అంజలి విద్యార్థులకు,నాణ్యమైన విద్య,భోజనం సరఫరా చేస్తూ,మారుమూల గ్రామాల్లో నుండి విధులకు విచ్చేస్తున్న అంజలి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత తీసుకు రావటం పట్ల ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఉత్తమ సేవలందించటం హర్షించదగ్గ విషయమని ఎస్పీ శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు.విద్యారంగానికి ఆమె అందిస్తున్న సేవలను ప్రశంసించారు.అనంతరం విద్యార్థినులతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి పోక్సో చట్టం,సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు.బాలికలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను పోలీసు అక్కడ్రుష్టికి తీసుకురావాలని సూచించారు.ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు,పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు పంచుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెప్పారు.
విద్యార్థినుల విద్యాభ్యాసం,భవిష్యత్తు లక్ష్యాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఏం.అంజలి,తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,ఎంఈఓ పాఠశాల అధ్యాపకులు,సీఐలు సందీప్‌రెడ్డి,రంగాకృష్ణ, ఎస్ఐ నర్సింలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూరారం శివారులో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

ఐదుగురు అరెస్ట్.. రూ.10,380 నగదు, పేకముక్కలు స్వాధీనం

శంకరంపేట(ఆర్), సెప్టెంబర్ 5,(మహాప్రభ)
శంకరంపేట(ఆర్) మండలం సూరారం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం నిర్వహించిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. రణబోయిన విఠల్, ఉప్పరి గంగాధర్, బక్కన్న నర్సింలు, ఆమ్దా నాగరాజు, యాట దర్శన్ పేకాట ఆడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.



వారి వద్ద నుంచి పేకాటకు వినియోగిస్తున్న రూ.10,380 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ మాట్లాడుతూ అక్రమ పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట స్థావరాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడైనా అక్రమ పేకాట, జూదం నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు ఎస్పీ సూచించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలి





దేవరకొండలో భారీ ర్యాలీ, మహాధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబరు(మహాప్రభ)
శనివారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్‌స్టాండ్ వరకు కొనసాగగా, అనంతరం అక్కడ మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడారు....కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల కాక వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ప్రభుత్వం రూ.8,832 కోట్లు బాకీ పడిందని, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
కరోనా కష్టకాలంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటా సుమారు రూ.2 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఖర్చు చేసిందని, పదేళ్లలో సుమారు రూ.20 వేల కోట్లు వెచ్చించి పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకుందని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడం, గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు, మరణాలు చోటుచేసుకోవడం, విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి రావడం విద్యా ప్రమాణాల పెంపునకు నిదర్శనమా అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కనీసం యూనిఫాంలు కూడా సకాలంలో అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు సమస్యగా మారిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం రూ.5 వేల ఫీజుతో మూడేళ్లలో పూర్తయ్యే పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీ, పీపీపీ మోడల్ పేరుతో ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.
ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1,000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు చేయలేదని రవీంద్ర కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలిటెక్నిక్ విద్యను ప్రోత్సహించడంతో పాటు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మభ్యపెడుతోందని రవీంద్ర కుమార్ విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మభ్యపెడుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజులు పూర్తయినా ఒక్క నిరుద్యోగికైనా ఆ భృతి అందించిందా అని ప్రశ్నించారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని, మహిళలకు నెలకు రూ.2,500, అవ్వాతాతలకు రూ.4,000 పెన్షన్, పెళ్లికి తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమైందని నిలదీశారు.జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని నిరుద్యోగులతో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని రవీంద్ర కుమార్ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, ఇస్లావత్ అభిషేక్, మండల అధ్యక్షులు పాత్లావత్ లక్ష్మణ్, కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచులు హరికృష్ణ, కిషన్, వెంకటేష్, ఇలియాస్ పటేల్, వాజిద్ పాషా, ముదిగొండ హరిదాస్, షేక్ జమీర్ బాబా, సయ్యద్, షేక్ ఇస్మాయిల్,పగిడిమర్రి సతీష్,ఎర్ర విజయ్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నవంగరలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

-గురువులను సన్మానించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ



చిన్నవంగర, మహాప్రభ
చిన్నవంగర గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సురక్ష సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లూరు లక్ష్మణ్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ రేణుకలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు యాసారపు అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. సమాజ అభ్యున్నతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యా రంగంలో విశేష సేవలందించిన సావిత్రిబాయి ఫూలే, జ్యోతిరావు ఫూలే, విద్యాబోధనలో నూతన ఒరవడికి మార్గదర్శకుడైన గిజుభాయ్ బధేకా వంటి మహనీయుల సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు నంబర్ సభ్యులు ఎర్రబెల్లి రవి, మాజీ వార్డు సభ్యులు యాసారపు వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు యాసారపు (పెద్ద) వెంకటయ్య, జలగం హరీష్, దండంపల్లి కృష్ణ, యాసారపు రమేష్, రాంపాక అశోక్, యాసారపు ప్రశాంత్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఉచిత రొమ్ము క్యాన్సర్లు పరీక్ష కేంద్రం ప్రారంభించిన.బి. ఆర్ ఎస్.నియోజకవర్గ నాయకులు వడ్డ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్ప్ క్యాంప్



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 5 (మహాప్రభ)
దేవరకొండ నల్గొండ జిల్లా చందంపేట మండలశీ పి ఏ సిఎస్ .చైర్మన్ జ్వాల నరసింహ రెడ్డి . బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్డ్ రమేష్. ఉమ్మడి చందంపేట మండలం మాజీ ఎంపీపీ లోకసాని తిరుపతయ్యడిండి మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు రాఘవ చారి మాజీ జెడ్పి టిసి.సలహా దారులు మోహన్ కృష్ణ చందంపేట మండలం మాజీ ఎంపీపీ పార్వతి చందు నాయక్ పోలేపల్లి సర్పంచ్ శ్రీనుపార్వతీ దేవి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యకులు హరీష్ వంగలహెల్పింగ్ హ్యాండ్స్ అధ్యకులు ఆర్కె కె. దేవరకొండ నియోజకవర్గం పోలేపల్లి శ రోడ్డు వద్ద పార్టీ దేవరకొండ నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు వడ్డ్ రమేష్ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ .మహిళకు ఉచిత రొమ్ము క్యాన్సర్లు పరీక్ష కేంద్రము. శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఈ కార్యక్రమంనికి ప్రారంభించారు. వారినీ బి ఆర్ ఎస్.పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్డ్ రమేష్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపల్లి మాజీ సర్పంచ్ మహేష్, నోముల మహేష్, అజ్మాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ, జవహర్ లాల్, ఘనపురం శంకర్, నరసింహ, విజయ్, బాలాజీ, అరుణ్, వెంకటేష్, కోటేష్ హరిబాబు, జగన్, శరత్, శ్రీను, వెంకులు, తిరుపతి రెడ్డి, దినేష్, ఉప సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ప్రొటెక్షన్ యాక్ట్ కోసం అసెంబ్లీలో గళం విప్పుతా

-విధి నిర్వహణలో జర్నలిస్టులపై దాడులు ఆందోళనకరం
-దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి హామీ
-భూత్పూర్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నాయకుల వినతి



దేవరకద్ర సెప్టెంబర్ 5 (మహాప్రభ)
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ.. సమాజానికి నిత్యం సమాచారాన్ని చేరవేస్తున్న జర్నలిస్టులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఈ అంశాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లి జర్నలిస్టుల ప్రొటెక్షన్ యాక్ట్ కోసం గళం విప్పుతానని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నాయకులు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, వారికి కల్పించాల్సిన రక్షణ తదితర అంశాలను నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి జర్నలిజం వెన్నెముక వంటిదని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. అయితే ప్రజా సమస్యలను ప్రజల తరఫున ప్రశ్నించే జర్నలిస్టులపైనే దాడులు జరగడం ఆందోళన కలిగించే పరిణామమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ఉన్న విలేకరులపై తరచూ దాడులు జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టులకు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో తీసుకొచ్చిన అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ తరహాలో జర్నలిస్టుల భద్రతకు కూడా ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల రక్షణకు సంబంధించిన అంశాన్ని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి భద్రత కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
జర్నలిస్టులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలంటే వారికి భద్రతతో కూడిన వాతావరణం అవసరమని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. జర్నలిస్టుల రక్షణ కోసం చట్టం తీసుకురావాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కాటం నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి, కోశాధికారి జిల్లాల రఘు, వార్త వేదిక ఎడిటర్ చంద్రశేఖర్ గౌడ్, చిక్కా వెంకట్, గోకులం వెంకటేష్, దేవరకద్ర నియోజకవర్గ అధ్యక్షుడు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్డ్ రమేష్.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 5 (మహాప్రభ)
చందంపేట మండల పరిధిలోని చిత్రియాల గ్రామంనికి చెందిన దేవుని వెంకులు మనవడు మధు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్డ్ రమేష్.ఈ కార్యక్రమంలదేవరకొండ ఎస్ పార్టీ నాయకులు చందంపేట మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

రామాయంపేట శివారులో తెల్లవారుజామున ప్రమాదం - వ్యక్తి మృతి



రామాయంపేట సెప్టెంబర్ 5 మహాప్రభ
రామాయంపేట శివారులో NH పక్కన ఉన్న నీటి కుంటలో శనివారం తెల్లవారుజామున బైక్ బోల్తాపడి వ్యక్తి మృతి చెందాడు. మృతుడు సిద్దిపేట జిల్లా కేంద్రం హిమామాబాద్ కు చెందిన శివరాత్రి మహేష్ (40) గా గుర్తించారు. లక్ష్మాపూర్ లోని అత్తగారి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామాయంపేట నుంచి మెదక్ వైపు వెళ్తుండగా కల్వర్టు సమీపంలో వాహనం అదుపుతప్పి కుంటలో పడినట్లు సమాచారం. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎల్ ని నో ప్రభావముతో వర్షాలు లేక తగ్గిన పంటల సాగు విస్తీర్ణం....!



ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 5 మహాప్రభ
ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్షాలు లేకపోవడంతో పంటల సాగు గణనీయంగా తగ్గినట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. వారి వివరాల ప్రకారం పంటల అంచనా 15.93 లక్షల ఎకరాలకు గాను 13. 95 ఎకరాలు మాత్రమే సాగు చేయడం జరిగిందని తెలిపారు. 1,97,823 ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గిందని , వరి సాగు 9,21,445 లక్షల ఎకరాలలో సాగు చేయవలసి ఉండగా, 6,40,072 లక్షల ఎకరాల్లోనే సాగు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎల్ నీ నో ప్రభావంతో వర్షాలు లేక బోర్ల కింద వరి సాగు, ఆరుతడి పంటలు రైతులు వేశారు. బోర్లలో తగినంత నీరు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ నేత తిరుపతి యాదవ్ జన్మదిన వేడుకలు..



తూప్రాన్, సెప్టెంబర్ 5 (మహాప్రభ)
తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామ యువ కాంగ్రెస్ నేత మన్నె తిరుపతి యాదవ్ జన్మదిన వేడుకలను తూప్రాన్ మండల ఫ్యాక్స్ చైర్మన్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ బర్తడే కేక్ కట్ చేసుకుని నోరుతీపి చేసుకున్నారు. ఇందులో ఫ్యాక్స్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నర్సంపల్లి నాగరాజ్, లంబ నరసింహులు, పోతిరెడ్డి తిరుపతి రెడ్డి, మన్నె రాము, తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి పండుగ సందర్భంగా రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



మంథని, సెప్టెంబరు 05 మహాప్రభ న్యూస్
తెలంగాణలో ప్రజలు భక్తి, శ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు శనివారం మంథని పోలీస్ స్టేషన్‌లో సీఐ బుద్దే స్వామి, ఎస్సై సందీప్ కుమార్ కౌన్సెలింగ్ నిర్వహించారు. పండుగ సందర్భంగా నేరాలు, బలవంతపు చందా వసూళ్లు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులుగా ఏర్పడడం వంటి పనులు చేయవద్దని వారు కఠినంగా హెచ్చరించడం జరిగింది. స్టేషన్ పరిధి విడిచి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద సమాచారం వెంటనే తెలపాలని సూచించారు. ఈ చర్యలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పండుగ బందోబస్తు నిమిత్తం బీట్ చెకింగ్, నైట్ రౌండ్స్, ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. ప్రజలు పండుగను శాంతి యుతంగా జరుపుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే మంథని పోలీసులను సంప్రదించాలని వారు కోరడం జరిగింది..

ఎమ్మెల్యే ముఠా గోపాల్ పుట్టినరోజు.



ముషిరాబాద్ , సెప్టెంబరు 05 మహాప్రభ న్యూస్
నేడు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పుట్టినరోజు సందర్భంగా కవాడిగుడ చౌరస్తా లో బండ జగన్ ఆధ్వర్యంలో తెరాస మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, తెరాస యూత్ లీడర్ ముఠా జయ సింహ మరియు దివ్యంగుల సమక్షంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు వీల్ చైర్లు చేతి కర్రలులి పరికరాలు పంపిణి చేయడం జరిగింది .బండ జగన్ ఉజ్వల ఫౌండేషన్

కోటగిరిలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

- కిడ్స్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలు

-ముఖ్య అతిథులు సర్పంచ్ బర్ల మధు ఎంఈఓ శ్రీనివాసరావు



కోటగిరి / పోతంగల్ సెప్టెంబరు 05 మహాప్రభ న్యూస్
కోటగిరి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో టీచర్స్ డే సందర్భంగా ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 1973- 1974 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందానికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ బర్ల మధు ఎంఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు. టీచర్స్ డే సందర్భంగా సర్పంచ్ బర్ల మధు మాట్లాడుతూ అంధకారమని అజ్ఞానంలో నుండి జ్ఞానమని వెలుగులోనికి తీసుకొచ్చే దైవ సంభూతుడే గురువని వివరించారు. గురువుని దైవంగా భావించాలన్నారు. విద్యార్థి పురోగతిని కోసం ఆహర్నిశలు ఆలోచించే ఏకైక వ్యక్తి గురువేనని వివరించారు. ఈ టీచర్స్ డే వేడుకలో కిడ్స్ అధ్యక్షులు శ్రీ పోల విట్టల్ రావు ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గంగాధర్ గౌడ్ రాజేశ్వరరావు కాసుల సాయిలు బర్ల సత్యనారాయణ టెలిఫోన్ గంగారం గర్దాస్ గంగాధర్ తోట శ్రీకాంత్ కాశీనాథ్ అప్ప మరియు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జల్లాపల్లి అబాదిలో టీచర్స్ డే వేడుకలు



కోటగిరి / పోతంగల్ సెప్టెంబరు 05 మహాప్రభ న్యూస్
పోతంగల్ మండలంలోని ఆయా పాఠశాలలో టీచర్స్ డే వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాజేష్ వేద వ్యాస్ లకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వివేక్ ఏఐబిఎస్ఎస్ మండల అధ్యక్షులు శేషారావు మాట్లాడుతూ జ్ఞానాన్ని పంచడమే కాకుండా సమాజంలో బ్రతకడానికి కావలసిన మంచి విలువలను నేర్పించేది గురువేనని గుర్తు చేశారు. ఈ టీచర్స్ డే వేడుకలో ఉప సర్పంచ్ కాజా గౌసోద్దీన్ దేవ్ సింగ్ మోహన్ జై సింగ్ అదిల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంటేనే తప్పుడు ప్రచారం..!!

వెయ్యి రోజుల విజయోత్సవ సందర్భంగా కార్నర్ మీటింగ్ సక్సెస్

-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ..!!

-పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క!!



మహాప్రభ న్యూస్
వనపర్తి జిల్లా ప్రతినిధి
కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా విజయోత్సవ బైక్ ర్యాలీ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసనసభ్యులు మేఘా రెడ్డి, పార్లమెంటు సభ్యులు మల్లు రవి, వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి చిట్యాల రోడ్డు వరకు 1000 రోజుల్లో పూర్తి చేసుకున్న నేపథ్యంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.
అనంతరం జిల్లా కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ మంత్రులు,పార్లమెంటు సభ్యులు, వనపర్తి డిసిసి చీఫ్ మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే తప్పుడు ప్రచారమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేయలేని బీఆర్ఎస్.. ఇప్పుడు ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గానికి సుమారు రూ.2 వేల కోట్ల చొప్పున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం చేశారో ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో సీతక్క మాట్లాడారు. కళ్యాణలక్ష్మి పథకంపై ఎవరో కేసు వేస్తే దానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తూ బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని సీతక్క మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకుంటూ కూడా తీసుకోలేదని చెప్పేవారిపై ఆమె తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని పొందుతూ కూడా తమకు ఏమీ అందలేదని చెప్పేవారికి సంక్షేమ పథకాలను కట్ చేయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ఉద్యోగాలు ఇచ్చిన విషయం వాస్తవం కాదా? అని బీఆర్ఎస్ నాయకులను సీతక్క నిలదీశారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని చెప్పారు. ఇటీవల అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఉద్యోగాలు కల్పించామని, పోలీస్ శాఖలోనూ నియామకాల కోసం నోటిఫికేషన్లు విడుదల చేశామని గుర్తుచేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వని టీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఉద్యోగాల గురించి మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల రేషన్ కార్డులు, నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందించిందని సీతక్క తెలిపారు. లక్షలాది కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించి వారి ఇళ్లలో వెలుగులు నింపామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల సహకారంతో సుమారు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులకు బాటలు వేశామని సీతక్క తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యుడిని ఆమె అభినందించారు. హామ్ ప్రాజెక్టు కింద రూ.70 కోట్లతో పంచాయతీరాజ్ రహదారులను అభివృద్ధి చేసేందుకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. మహబూబ్‌నగర్ మట్టి బిడ్డలతో, ములుగు బిడ్డలతో తనకు ఆత్మీయ బంధం ఉందని సీతక్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అనుబంధం ఉందన్నారు. ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని, రానున్న రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని సీతక్క స్పష్టం చేశారు. ఈ యొక్క కార్నర్ మీటింగ్ లో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

పపంచ సుందరిగా జోహ్రీ మోలా..

- డొమెనిక్ రిపబ్లిక్ భామను వరించిన కిరీటం



న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 మహాప్రభ
డొమెనికన్ రిపబ్లిక్‌కు చెందిన జోహ్రీ మోలా ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్నారు. వియత్నాంలోని న్హా ట్రాంగ్‌లో శనివారం జరిగిన 73వ ఎడిషన్ మిస్ వరల్డ్ 2026 గ్రాండ్ ఫినాలేలో జోహ్రీ ప్రథమ స్థానంలో నిలిచి కిరీటాన్ని ఎగరేసుకుపోయారు. 110 దేశాలకు చెందిన సుందరీమణులు పాల్గొన్న ఈ పోటీలో స్పెయిన్ భామ ఎలిజబెత్ రెయిస్ మొదటి రన్నరప్‌గా, మలేషియాకు చెందిన తనుసియా శెట్టి రెండో రన్నరప్‌గా నిలిచారు. 2025లో మిస్‌వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్న థాయ్‌లాండ్‌కు చెందిన ఒపల్ సుచతా చువాంగ్ స్రీ.. జోహ్రీకి మిస్‌వరల్డ్ కిరీటం తొడిగారు. కాగా, ఈ పోటీల్లో భారత్ నుంచి ప్రాతినిధ్యం వహించిన మధ్యప్రదేశ్ ఉజ్జయినీకి చెందిన నటి, మిస్ ఇండియా వరల్డ్ 2024 నికితా పోర్వల్ టాప్-40 ఫైనలిస్ట్‌లలో ఒకరిగా నిలిచారు.

విద్యార్థి నిరసనకారులపై పోలీసుల దాడి ఆందోళనకరం

పోలీసుల వైఖరి మారాలి: జస్టిస్ భుయాన్



న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 మహాప్రభ
జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన ప్రదర్శనలో నిరసనకారులపై పోలీసు సిబ్బంది దాడి చేశారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీఎస్ అధికారులే స్వయంగా నిరసనకారులపై దాడులు చేస్తున్నట్టు కనిపించడం బాధాకరమని ఆయన అన్నారు. పోలీసుల నుంచి ఆశించే నిష్పాక్షికత మాయమవుతున్నట్టు కనపడుతున్నదని అభిప్రాయపడ్డారు.పోలీసులు తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. కస్టోడియల్ మరణాలు, బూటకపు ఎన్‌కౌంటర్లు తీవ్రమైన నేరాలని కూడా ఆయన వ్యాఖ్యానించారు. వీధిలో విధుల్లో ఉన్న పోలీసు అధికారి సామాన్య ప్రజలకు ప్రభుత్వ అధికారానికి ప్రతీక అని చెప్పారు. ఏదైనా సమస్య ఎదురైనపుడు పౌరులు సహాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తారని, కాబట్టి పోలీసులపై నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యవసరమని జస్టిస్ భుయాన్ అన్నారు.

గూరకొండలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

-విద్యార్థులకు బూట్లు, టై, బెల్టుల పంపిణీ.. ఉపాధ్యాయులకు ఘన సన్మానం



దేవరకద్ర సెప్టెంబర్ 5 మహాప్రభ
దేవరకద్ర మండలం: గూర కొండ గ్రామం లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గూరకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సర్పంచ్ దాసరి చిన్నమ్మ ఉషన్నతో పాటు ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తి, క్రమశిక్షణ పెంపొందించాలనే ఉద్దేశంతో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ దాసరి చిన్నమ్మ ఉషన్న బూట్లు, టైలు, బెల్టులను పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ పటాన్ని మార్చిన ఐక్యరాజ్యసమితి



న్యూఢిల్లీ సెప్టెంబర్ 5 మహాప్రభ
ప్రపంచ పటంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ శుక్రవారం ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ఆమోదించింది. దీనికి భారత్ అనుకూలంగా ఓటు వేసింది. తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసిన ఏకైక దేశం అమెరికా. ఈ నిర్ణయం దేశాలు లేదా ఖండాల వాస్తవ వైశాల్యాన్ని ప్రభావితం చేయదు. ఇది కేవలం పటంలో అవి ఎంత పెద్దవిగా లేదా చిన్నవిగా కనిపిస్తాయనే అంశాన్ని మాత్రమే మారుస్తుంది.ఈ కొత్త మ్యాప్‌ను ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్ అని పిలుస్తారు. ఈ విధానంలో ఆఫ్రికా గణనీయంగా పెద్దదిగా కనిపిస్తుంది. అదే సమయంలో ఐరోపా, ఉత్తర అమెరికా చిన్నవిగా కనిపిస్తాయి.

సరికొత్త కాన్సెప్ట్‌తో లీసా



అనన్య నాగళ్ల ప్రధాన పాత్ర పోషిస్తున్న చిత్రం ‘లీసా’. జవహర్ పవార్ దర్శకుడు. వెంకట్ దుగ్గిరెడ్డి, ఐల రామకృష్ణ నిర్మాతలు. ఈ సినిమా షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. నిర్మాణానంతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసి నవంబర్‌లో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శక,నిర్మాతలు మాట్లాడుతూ ‘సినిమా చాలా బాగా వచ్చింది. భారతీయ తెరపై ఇప్పటివరకూ రాని కొత్త కాన్సెప్ట్‌తో ‘లీసా’ తెరకెక్కుతున్నది.రెండు భిన్నమైన జోనర్లను మేళవించి, సరికొత్త పద్ధతిలో ఈ సినిమా రూపొందించాం. ఈ కథ నచ్చి అగ్ర సంగీత దర్శకుడు మణిశర్మ సంగీతం అందించేందుకు సిద్ధమయ్యారు. సినిమా మేకింగ్, అనన్య నాగళ్ల నటన ఈ సినిమా ప్రధాన బలాలు’ అని తెలిపారు. అల్లాల రవిరెడ్డి, సుమన్, ముసా అలీ ఖాన్, రత్నాకర్‌రెడ్డి, జబర్దస్త్ సత్యశ్రీ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాత, కథనం, ఛాయాగ్రహణం: సతీష్‌రెడ్డి మాసం, సమర్పణ: అయాన్స్‌రెడ్డి మాసం, నిర్మాణం: ఓంసాయిరామ్ ఆర్ట్స్, ఐరాస్ ఎంటర్‌టైన్మెంట్స్.

బాక్సాఫీస్ వద్ద ‘మీర్జాపూర్’ సంచలనం..

తొలి రోజే రూ.24 కోట్లు!



వెబ్ సిరీస్‌గా ప్రపంచవ్యాప్తంగా అపారమైన క్రేజ్ సంపాదించుకున్న ‘మీర్జాపూర్’ ఇప్పుడు వెండితెరపై కూడా అదే జోరును ప్రదర్శిస్తోంది. పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, రవి కిషన్ ప్రధాన పాత్రల్లో నటించిన ‘మీర్జాపూర్: ది మూవీ’ సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘనమైన ఓపెనింగ్స్ రాబట్టింది.ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం.. ఈ చిత్రం తొలి రోజు భారతదేశంలో సుమారు రూ. 24.75 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. ఇందులో హిందీ వెర్షన్ ద్వారా రూ. 24.60 కోట్లు రాగా, తెలుగు వెర్షన్ ద్వారా దాదాపు రూ. 15 లక్షలు వచ్చాయి. ఇక ఈ సినిమా తొలి రోజు గ్రాస్ వసూళ్లు రూ. 29.70 కోట్లను దాటాయి. ఈ బలమైన ఓపెనింగ్‌తో ‘మీర్జాపూర్: ది మూవీ’ 2026 సంవత్సరంలో అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రాల జాబితాలో నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. గత నెలలో వచ్చిన ఇమ్రాన్ హష్మీ ‘ఆవారాపన్ 2’ సినిమా తొలి రోజు రూ. 22 కోట్ల నెట్ వసూళ్లను సాధించగా, మీర్జాపూర్ ఆ రికార్డును వెనక్కి నెట్టింది. అయితే, రూ. 30 కోట్ల ఓపెనింగ్‌తో మూడో స్థానంలో ఉన్న ‘బోర్డర్ 2’ చిత్రానికి ఇది స్వల్ప దూరంలో నిలిచింది. ఇక ‘టాక్సిక్’, ‘ధురంధర్ ది రివెంజ్’ సినిమాలు వరుసగా రూ. 55 కోట్లు, రూ. 99 కోట్ల తొలి రోజు వసూళ్లతో మొదటి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

మోహన్‌లాల్ కొత్త సినిమా ‘ఆపరేషన్ గంగా’..

- వార్ బ్యాక్‌డ్రాప్‌లో అదిరిపోయే ఫస్ట్ లుక్!



మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించారు. ‘మా367’ వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ‘ఆపరేషన్ గంగా’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ మేరకు చిత్ర యూనిట్ విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను బట్టి ఈ సినిమా పూర్తిగా వార్ (యుద్ధం) బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను యువ దర్శకుడు విష్ణు మోహన్ తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాత గోకులం గోపాలన్ శ్రీ గోకులం మూవీస్ పతాకంపై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్ లాల్‌తో పాటు అర్జున్ రాంపాల్, పార్తిబన్, ఆదిల్ హుస్సేన్, భాగ్యశ్రీ బోస్ వంటి భారీ తారగణం నటించబోతుంది.కాగా.. ఈ చిత్రానికి టెక్నికల్ నిపుణులుగా గ్లోబల్ లెవెల్ టెక్నీషియన్స్ పనిచేస్తుండటం విశేషం. ప్రపంచస్థాయి యాక్షన్ మరియు విజువల్స్ అందించేందుకు మేకర్స్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన ‘పుష్ప’ చిత్రానికి పనిచేసిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మిరోస్లావ్ కుబా బ్రోజెక్ ఈ సినిమాకు కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. శాశ్వత్ సచ్‌దేవ్ ఈ చిత్రానికి అదిరిపోయే సంగీతం అందిస్తున్నారు. ‘కిల్’, ‘వార్’ వంటి బాలీవుడ్, గ్లోబల్ యాక్షన్ చిత్రాలకు పనిచేసిన ప్రముఖ స్టంట్ డైరెక్టర్ ఓ సే-యెంగ్ ఈ సినిమాలోని భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను డిజైన్ చేయబోతున్నాడు.

ఎల్లమ్మలో కథానాయికగా?

బలగం’ దర్శకుడు వేణు యెల్దండి తన ద్వితీయ ప్రయత్నంగా చేస్తున్న సినిమా ‘ఎల్లమ్మ’. దిల్‌రాజు నిర్మిస్తున్న ఈచిత్రం ద్వారా సంగీత సంచలనం దేవిశ్రీప్రసాద్ కథానాయకుడిగా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. మరి ‘ఎల్లమ్మ’లో కథానాయిక ఎవరు? ఈ ప్రశ్న గత కొంతకాలంగా ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తూనే ఉన్నది. ఈ క్రమంలో చాలామంది కథానాయికల పేర్లు కూడా వినిపించాయి. సాయిపల్లవి నుంచి మొదలై కీర్తిసురేశ్, రష్మిక మందన్నా, కృతి శెట్టి.. ఇలా చెప్పుకుంటూపోతే పెద్ద లిస్టే ఉన్నది. ఇప్పుడు తాజాగా ‘రొమాంచకం’ బ్యూటీ అనంతిక సనిల్‌కుమార్ పేరు వినిపిస్తున్నది. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం అనంతిక ఈ సినిమాకు కథానాయికగా దాదాపుగా ఖరారైనట్లు వినికిడి.ఇటీవలే దేవిశ్రీప్రసాద్, అనంతికలపై మేకర్స్ ఓ ఫొటోషూట్‌ని కూడా నిర్వహించినట్టు తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది. ఇక ‘ఎల్లమ్మ’ కథ విషయానికొస్తే.. ఇది ఓ గ్రామదేవత నేపథ్యంలో సాగే కథ. రంగస్థల కళాకారుడైన ‘పర్షి’కి ఎల్లమ్మగా మారాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? అసలు ఈ ఎల్లమ్మ ఎవరు? ఎల్లమ్మతల్లికి పర్షి కుటుంబానికీ ఉన్న సంబంధం ఏంటి? అనే ఆసక్తికరమైన ప్రశ్నల నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ‘బలగం’ మాదిరిగానే తెలంగాణ నేపథ్య కథాంశంతో ఈ సినిమా సాగుతుంది.



ఇండస్ట్రీ మారాలంటే ప్రేక్షకులు మారాలి..

-‘పెద్ది’ వివాదంపై తాప్సీ కామెంట్స్!



భారతీయ సినిమాలలో మహిళలను వస్తువులుగా చూపించడంపై నటి తాప్సీ పన్ను కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం దర్శక-నిర్మాతలు మాత్రమే కాకుండా, ప్రేక్షకులు కూడా ఈ ధోరణికి వ్యతిరేకంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ‘పెద్ది’, ‘టాక్సిక్’ వంటి చిత్రాలపై వస్తున్న విమర్శల నేపథ్యంలో తాప్సీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఒక ఇంటర్వ్యూలో తాప్సీ మాట్లాడుతూ.. ప్రేక్షకులు కోరుకుంటున్నదే మేము ఇస్తున్నాము అనే వాదనను చిత్ర పరిశ్రమ తరచుగా తెరపైకి తెస్తుందని చెప్పారు. జనాలు ఏది కోరుకుంటే అది ఇవ్వకపోతే డబ్బులు ఎలా వస్తాయని మేకర్స్ భావిస్తారని, ఈ ఆలోచనా విధానం వల్ల అసలు కళ, నైపుణ్యం వెనుకబడిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నటులు, దర్శకులు మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేరని, సోషల్ మీడియాలో ప్రేక్షకులు వ్యవహరించే తీరు ఈ సంస్కృతి కొనసాగడానికి కారణమవుతోందని ఆమె విమర్శించారు. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, కొందరు మాత్రం ఆ చిత్రాలలోని ఫోటోలను జూమ్ చేయడం, వీడియోలలో విచిత్రమైన కోణాలను ఉపయోగించి వైరల్ చేయడం వంటి పనులకు పాల్పడుతున్నారని తాప్సీ గుర్తుచేశారు. దీనివల్ల సోషల్ మీడియాలో అలాంటి కంటెంట్‌కు ఆదరణ ఉందని మేకర్స్‌కు సంకేతాలు వెళ్తున్నాయని చెప్పారు. కోవిడ్ మహమ్మారికి ముందు భారతీయ సినిమా మంచి పురోగతిని సాధించి ప్రపంచ స్థాయి చిత్రాలతో పోటీ పడిందని, అయితే ఇప్పుడు మళ్లీ పరిశ్రమ వెనకడుగు వేస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై చిత్రనిర్మాతలు చివరికి బాధ్యతంతా ప్రేక్షకులపైనే నెట్టేస్తారని, ఆ సమయంలో నటుల దగ్గర ఎలాంటి సమాధానం ఉండదని తాప్సీ వాపోయారు. ఈ పోరాటంలో నటులు ఒంటరివారైపోతారని, కేవలం ప్రేక్షకులు మాత్రమే తమకు సహాయం చేసి ఈ యుద్ధంలో గెలిపించగలరని ఆమె పేర్కొన్నారు. కాగా, రామ్ చరణ్ హీరోగా నటించిన ‘పెద్ది’ చిత్రంలో జాన్వీ కపూర్ పాత్రపై వచ్చిన విమర్శలు, యష్ చిత్రం ‘టాక్సిక్’ లో మహిళల చిత్రీకరణపై సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిన తరుణంలో తాప్సీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పెద్ది చిత్రంలో జాన్వీని చూపించిన విధానంపై విమర్శలు రావడంతో ఆ సన్నివేశాలను తొలగించి దర్శకుడు బుచ్చి బాబు క్షమాపణలు కోరిన విషయం తెలిసిందే.

డ్రాగన్ డేట్ మారదు



‘డ్రాగన్’ షూటింగ్‌లో ఎన్టీఆర్ భుజానికి గాయమైన విషయం తెలిసిందే. ఆగస్ట్‌లో ఆయనకు సర్జరీ కూడా జరిగింది. ప్రస్తుతం తారక్ రెస్ట్ మోడ్‌లో ఉన్నారు. దాంతో ‘డ్రాగన్’ సినిమా అనుకున్న డేట్‌కి విడుదల కావడం కష్టమే అంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్టు ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. ఈ నేపథ్యంలో వస్తున్న విమర్శలపై నిర్మాతల్లో ఒకరైన్పందించారు. ‘డ్రాగన్’ని అనుకున్న డేట్‌లోనే కచ్చితంగా విడుదల చేస్తామని, మరో రెండు వారాల్లో షూటింగ్ మొదలవుతుందని, ఫిబ్రవరి కల్లా షూటింగ్ మొత్తం పూర్తిచేస్తామని రవిశంకర్ తెలిపారు. ఇందులో ఎన్టీఆర్ ‘లూగర్’ అనే ఉద్వేగపూరితమైన పాత్రలో కనిపించనున్నారు. ప్రశాంత్ నీల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో రుక్మిణీ వసంత్, అనిల్‌కపూర్, బిజు మీనన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com